# DEPARTMENT OF HISTORY

## Departmental Activities






**Invited Lecture** **Quiz Prize Distribution**




### క్విజ్ పోటీలతో విజ్ఞానం

4-11-2014 Sakshi

తాడిపత్రి రూరల్ : క్విజ్ పోటీలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తాడిపత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జయప్రకాష్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంత అవసరమో విజ్ఞానాన్ని పెంచుకునేందుకు క్విజ్ పోటీలు తప్పనిసరన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. కదిరి, గుంతకల్లు, హిందూపురం, ధర్మవరం, రాయదుర్గం తదితర నియోజకవర్గాల్లోని డిగ్రీ కళాశాలలకు చెందిన 22 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. గుంతకల్లు డిగ్రీ కళాశాల విద్యార్థులు దస్తగిరి, నాగరాజులు ప్రథమ స్థానం, కదిరి కళాశాల విద్యార్థులు ప్రకాష్, తేజ రెండోవ స్థానం, తాడిపత్రి కళాశాలలకు చెందిన విద్యార్థులు త్రిలోకనాథ్, కులశేఖర్‌లు మూడో స్థానం సాధించారు. విద్యార్థులకు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వద్ది శివసత్యనారాయణ, లాయరు రామచంద్రారెడ్డిలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, పోటీల కోఆర్డీనేటర్ కృష్ణమూర్తిరాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్



### సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదం

కదిరి అర్బన్: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగపు అధిపతి రాజ్‌మహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. విద్యార్థులు భౌగోళిక శాస్త్రంపై పట్టుసాధించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీలకు వైస్ ప్రిన్సిపాల్ స్మిత న్యాయనిర్ణేతగా, క్విజ్ మాస్టర్‌గా రాజ్ మహ్మద్, స్కోరర్‌గా చంద్రశేఖర్ వ్యవహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతి కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాల విద్యార్థులు, తృతీయ బహుమతి మహిళా డిగ్రీ కళాశాల అనంతపురం విద్యార్థులు గెలుచుకున్నారు.

Sakshi - 4-12-2014

## News Papers Clipping

### జిల్లాస్థాయి విజేత ధర్మవరం కళాశాల

కదిరి అర్బన్ : స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం చరిత్రశాఖ ఆధ్వర్యంలో 'ఆంధ్రా హిస్టరి' అన్న అంశంపై జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్ జరిగింది. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ధర్మవరం డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానం కదిరి డిగ్రీ క ళాశాల, తృతీయస్థానంలో అనంతపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు గె లుపొందారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రి న్సిపాల్ శ్రీనివాసులునాయుడు బహుమతులు అందజేశారు. పోటీలకు క్విజ్‌మాస్టర్‌గా చరిత్ర అధ్యాపకుడు రాజ్‌మహ్మద్,స్కోరర్‌గా బాలు వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు హైదర్‌వలీ, శ్రీనివాసులు,ఈశ్వరెడ్డితో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

సాక్షి అనంతపురం Fri, 01 January 2016
epaper.sakshi.com/c/7906121


### ప్రతిభావంతులకు అభినందన


**కదిరి, న్యూస్‌టుడే:** జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులను గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసనాయుడు అభినందించారు. 'ఆంధ్ర చరిత్ర' అనే అంశంపై నిర్వహించిన క్విజ్‌లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొనగా ధర్మవరం విద్యార్థులు ప్రథమ, కదిరి విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ తెలిపారు. ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి కళాశాలలో బహుమతిని అందించారు. కార్యక్రమంలో క్విజ్ మాస్టర్‌గా రాజ్ మహమ్మద్, బాలుగ్రాంలతో పాటు అధ్యాపకులు హైదర్‌వలి, ఈశ్వరరెడ్డి, శ్రీనివాసులు, మోహన్‌బాబు, చిట్టెమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.






**In National Seminar** **Essay Writing Competition**




**Elocution Competition** **AS a Judge**

## విద్యార్థులకు ప్రతిభా పోటీలు

**కదిరి, న్యూస్‌టుడే:** కదిరి ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యువ తరంగం ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఇతర విభాగాల్లో అంశాల్లోనూ ప్రతిభా పాటవాలు ఉన్నప్పుడే రాణించగలరని తెలిపారు. సామర్థ్యాలను వెలికి తీసేందుకు పోటీ మంచి సదవకాశమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ముగ్గులు, తదితర పోటీలను నిర్వహించారు. ఇందులో ఆయా విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు జిల్లాలో పాల్గొనేందుకు అవకాశం దక్కుతుందన్నారు. అక్కడ కూడా ఉత్తమ ప్రతిభ చాటే వారికి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసనాయుడు, చెన్నకేశవరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్తృత్వం, వ్యాస రచన పోటీలకు స్పందన



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కదిరి అర్బన్ : యువతరంగం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు శుక్రవారం విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, ఫోక్ డాన్స్, దేశభక్తి గీతాలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ కాలేజియోట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యాపకులు రాజ్‌మహ్మద్, చెన్నకేశవరెడ్డి, నరసింహలు తెలిపారు. పోటీల్లో ఎంపికైన 10 మంది విద్యార్థుల్ని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.





Extension Lecture on Swami Vivekananda By Dr.V.Raj Mahamamdh






**Historical tour at Tamil Nadu**








**Student Seminars**






**Student Seminars**






**Youth Leadership Progarmme at Rajamundry, Organized byTISS- APCCE**





**Teachers Day Celebrations**





**Coronation of Sri Krishna Devaraya Celebrations at Department**







**Quiz on Vijayanagaras**






**Tanguturi Prakasam Pantulu Jayanthi**

## 'బెస్ట్ మాస్టర్ ట్రైనీ'గా రాజ్‌మహ్మద్




**అవార్డును అందుకుంటున్న రాజ్‌మహ్మద్**

కదిరి అర్బన్, న్యూస్‌లైన్ : ఎయిడ్స్‌పై విస్తృతంగా అవగాహన కల్పించినందుకు ఎస్టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు రాజ్‌మహ్మద్‌కు జిల్లా స్థాయి 'బెస్ట్ మాస్టర్ ట్రైనీ' అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. గ్రామస్థాయి, కళాశాల స్థాయిలో రెడ్‌రిబ్బన్ క్లబ్ ద్వారా బ్లడ్ డొనేషన్, ఎన్ఎస్ఎస్ వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఎయిడ్స్ పట్ల యువతలో అవగాహన కల్పించడంతో ఈ అవార్డును అందుకున్నట్లు గ్రహీత పేర్కొన్నారు. అవార్డు కదిరి చెందిన అధ్యాపకుడికి రావడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసనాయుడు, అధ్యాపకులు ఆయన్ను అభినందించారు.

**Best Master Trainee Award Given by Red Ribbon Club, AP, Govt.**





**Student Seminars/ Quiz Competitions**